TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 11 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . మంగళవారం 25 నవంబర్ 2025 వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



## ఢిల్లీలో కాలుష్యం పై భారీ నిరసన

### - హిడ్మా పోస్టర్ల ప్రదర్శన




- పోలీసులపై పెప్పర్ స్ప్రేతో నిరసనకారుల దాడి
- ఢిల్లీలో కాలుష్య నిరసనలో తీవ్ర ఉద్రిక్తత
- పోలీసులపై పెప్పర్ స్ప్రేతో దాడి చేసిన ఆందోళనకారులు
- నిరసనలో మావోయిస్టు నేత హిడ్మా పోస్టర్ల కలకలం
- పలువురు పోలీసులకు గాయాలు, 15 మందికి పైగా అరెస్ట్

2వ పేజీలో వార్త

## చేనేత రుణమాఫీ ఏమైంది? సీఎం పాలనపై ఎమ్మెల్సీ కవిత సంచలన విమర్శ..



### వనపర్తిలో నిరంజన్ రెడ్డి అవినీతి ఎంఆర్వో ఆఫీసు దహనం 32 మందిపై కేసులు గుడి మాన్యాల దోపిడీపై కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల సమస్యలపై కృషి చేస్తానన్నారు.

**నిజాయితీ, వనపర్తి :** వనపర్తి జిల్లాలో తన రెండో రోజు పర్యటనలో భాగంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గం గత 10 ఏళ్లలో పెద్దగా అభివృద్ధి చెందకపోయినా, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాత్రం వ్యక్తిగతంగా పెద్దగా అభివృద్ధి చెందారని ఆమె విమర్శించారు. మాజీ మంత్రి అవినీతి కారణంగానే బీఆర్ఎస్ పార్టీకి వనపర్తిలో తీవ్రమైన నష్టం జరిగిందని కవిత అన్నారు. మూడు%-%నాలుగు ఫార్మ్ హౌస్‌లు కట్టుకుని, చెప్పలేనంత స్థాయిలో అవినీతి చేశారని ఆరోపించారు.

నిరంజన్ రెడ్డి తన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి %వీ=హా% ఆఫీసును కాల్చేశారని, దీనితో ప్రజలు నిస్సహాయ స్థితిలో ఉన్నారని ఆమె పేర్కొన్నారు. ఎదురు మాట్లాడిన 32 మంది మీద కేసులు పెట్టి జైలుకి పంపించారని విమర్శించారు. ఇలాంటి అవినీతి పరుడిని ఓడించడం ప్రజల సరికొత్త నిర్ణయమని అన్నారు. వనపర్తిలో నిరంజన్ రెడ్డి పాలన రాచరికాన్ని తలపించిందని కవిత మండిపడ్డారు.



## త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు.. రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్

**నిజాయితీ, హైదరాబాద్ :** కొడంగల్ ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్ గా 16 నెలల్లోపు చేస్తామని, మూడు నెలల్లో కొడంగల్ లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొస్తామని, తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిద్దుతామని సీఎం హామీ ఇచ్చారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభమవుతాయని, ఈ నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన చెప్పారు. లగచర్లలో కుట్రలు చేసి భూసేకరణను అడ్డుకున్నారని, అన్యాయంగా రైతులు కేసుల్లో ఇరుక్కునేలా చేశారని ప్రతిపక్ష నాయకులపై రేవంత్ రెడ్డ ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికలు అత్యంత కీలకమని, త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయని, అందుకు సంబంధించిన నోటిఫికేషన్ రెండు మూడు రోజుల్లోనే వస్తుందని సీఎం తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను సర్పంచ్ లుగా ఎన్నుకోవద్దని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే వారికి అండగా నిలవండని ప్రజలకు సూచించారు. మేం ఇస్తున్న నాణ్యమైన ఆడబిడ్డ చీరను కట్టుకుని ఓటు వేయాలని ఆయన కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని ఋణాల చెక్కను కొడంగల్ మహిళా సంఘాలకు అందించారు. తరువాత అక్కడికి వచ్చి ఒక్కొక్కరిని స్టేజ్ మీదికి పిలిచి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

## పటాన్‌చెరు ఎమ్మెల్యే సోదరుడి ఆస్తులు ఈడీ అటాచ్!



- మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ఆస్తులు అటాచ్
- సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ వ్యాపారాల ద్వారా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు
- విచారణ జరిపి ఆస్తులు అటాచ్ చేసినఈడీ

హైదరాబాద్ నగర పరిధిలోని పటాన్‌చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డికి చెందిన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. సుమారు రూ.80 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసినట్లు సమాచారం. మధుసూదన్ రెడ్డి తన సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ వ్యాపారాల ద్వారా భారీగా అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి.

ఈ కంపెనీ సుమారు రూ.300 కోట్లకు పైగా అక్రమ మైనింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, ఈ కంపెనీలు ప్రభుత్వానికి రూ.39 కోట్ల రాయల్టీ కూడా చెల్లించలేదని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పటాన్‌చెరు పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది.

దర్యాప్తులో భాగంగా గత సంవత్సరం గూడెం మహిపాల్ రెడ్డి ఇల్లు, కార్యాలయాల్లో ఈడీ సోదాలు నిర్వహించి పలు కీలక ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకుంది. ఆ ఆస్తి పత్రాలు వివిధ వ్యక్తుల పేర్ల మీద ఉన్నప్పటికీ, వాటి అసలు యజమాని మధుసూదన్ రెడ్డి అని ఈడీ వెల్లడించింది. ఈ క్రమంలోనే తాజాగా, గూడెం మధుసూదన్ రెడ్డి ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.

## ఓఆర్ఆర్‌పై ఘోర ప్రమాదం..

### కారులో సజీవ దహనమైన డ్రైవర్



**నిజాయితీ, హైదరాబాద్ :** హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై వెళుతున్న కారులో మంటలు అగ్నిప్రమాదంలో డ్రైవర్ సజీవ దహనం షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా

ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు హైదరాబాద్ నగర శివార్లలోని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. శామీర్‌పేట వద్ద వేగంగా వెళ్తున్న ఓ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ సజీవ దహనమయ్యారు. ఈ విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఓ కారు శామీర్‌పేట నుంచి ఘట్‌కేసర్ వైపు ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో కారులో సాంకేతిక లోపం తలెత్తి షార్ట్ సర్క్యూట్ అయినట్లు తెలుస్తోంది. దీంతో కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. ఏం జరుగుతుందో గ్రహించేలోపే అగ్నికీలలు కారును పూర్తిగా చుట్టుముట్టడంతో డ్రైవర్ బయటకు రాలేకపోయారు.

ఈ ప్రమాదంలో కారుతో పాటు డ్రైవర్ కూడా పూర్తిగా దగ్ధమయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, మృతుడి వివరాలు తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై విచారణ జరుపుతున్నారు.

**మచ్చబొల్లారంలో మరో కారు ప్రమాదం..**

మరో ఘటనలో సికింద్రాబాద్ మచ్చబొల్లారంలో కారు బీభత్సం సృష్టించింది. మచ్చబొల్లారంలోని సెలెక్ట్ థియేటర్ వద్ద వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి దుకాణాల మీదకు దూసుకెళ్లింది. దీంతో డ్రైవర్ సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. సమాచారం అందుకున్న అల్వాల్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వికలాంగులకు సహాయ పరికరాలు వెంటనే అందజేయాలి



నిజాయతి, నాగర్‌కర్నూల్ :
నాగర్‌కర్నూల్ జిల్లాలో వికలాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన సహాయ పరికరాలను అర్హతల మేరకు వెంటనే పంపిణీ చేయాలని వికలాంగులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం సమర్పించారు. పరికరాలు కొనుగోలు చేయలేక నిరుపేద దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. 2023 లోనే 50 కోట్ల బడ్జెట్ కేటాయించి, పరికరాలు కొనుగోలు చేసి ప్రభుత్వం 2025లో జిల్లా కేంద్రాలకు పంపిందని వాటిని పంపిణీ చేయకుండా అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పరికరాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే సహాయ పరికరాలను అర్హులైన వికలాంగులకు పంపిణీ చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కుర్మయ్య, రాజశేఖర్, శ్రీనివాసులు బాలీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కాలుష్యం పై నిరసనలు
## హిడ్మా పోస్టర్ల ప్రదర్శన

మొదటి పేజీ తరువాయి

నిజాయతి, న్యూఢిల్లీ :
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. ఇండియా గేట్ వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ఆందోళనలో నిరసనకారులు పోలీసులపై పెప్పర్ స్ప్రేతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో పలువురు పోలీసు సిబ్బంది గాయపడ్డారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కొందరు ఇండియా గేట్ వద్ద నిరసనకు దిగారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు కమాండర్ మాద్వి హిడ్మా పోస్టర్లను కూడా వారు ప్రదర్శించారు. ఇండియా గేట్ వద్ద నిరసనలకు అనుమతి లేదని, జంతర్ మంతర్ వద్దే ఆందోళనలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని పోలీసులు నిరసనకారులకు సూచించారు. అయినప్పటికీ వారు వినకుండా రోడ్డును దిగ్బంధించేందుకు ప్రయత్నించారు.
వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై కొందరు నిరసనకారులు పెప్పర్ స్ప్రే ప్రయోగించారు. ఈ దాడిలో ముగ్గురు, నలుగురు పోలీసుల కళ్లు, ముఖంపై గాయాలయ్యాయి. వారిని వెంటనే రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించారు. నిరసనకారులు పోలీసులపై పెప్పర్ స్ప్రే ప్రయోగించడం ఇదే మొదటిసారని, ఇది చాలా అసాధారణమైన ఘటన అని డీసీపీ (న్యూఢిల్లీ) దేవేష్ కుమార్ మహ్లా తెలిపారు.
ఈ గందరగోళం మధ్య పోలీసులు 15 నుంచి 20 మంది ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించినందుకు, ఇతర సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మావోయిస్టు నేత పోస్టర్ల వెనుక ఉన్న కోణంపై కూడా విచారణ జరుపుతామని పోలీసులు వెల్లడించారు. కాగా, ఢిల్లీలో ఆదివారం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 391గా నమోదైంది. ఇది 'చాలా ప్రమాదకరం' కేటగిరీ కిందకు వస్తుంది .

## లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సంపిణీ చేసిన శాసనసభ్యులు డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



నిజాయతి, నాగర్‌కర్నూల్ :
సోమవారం జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్‌కర్నూల్ పట్టణం, నాగర్‌కర్నూల్ మండలం, బిజినపల్లి మరియు తిమ్మాజిపేట మండలాలకు సంబంధించిన బాధిత కుటుంబాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ..

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ అవకాశం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు..
ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు..

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు , మండల్ ప్రెసిడెంట్ కోటయ్య,మాజీ కౌన్సిలర్స్, మాజీ వైస్ ఎంపీపీ, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

## మైనార్టీ సంక్షేమానికి మరో ముందడుగు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



### రహ్మానుల్లా షాహ్ దర్గా పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నిజాయతి, మహబూబ్‌నగర్ : :
తెలంగాణ రాష్ట్ర విద్య మరియు సంక్షేమ మౌలిక వసతుల సంస్థ (%ు+జుఔ×ఐజ%) సహకారంతో మహబూబ్ నగర్ నగరం, వీరన్నపేటలోని రహ్మానుల్లా షాహ్ దర్గా ప్రాంగణంలో రీడింగ్ రూమ్, కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులు మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి గౌరవ శాసన సభ్యులు శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ పనులు మైనార్టీ యువతకు విద్యా వాతావరణం మెరుగుపరచడంలో కీలకంగా నిలవనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మైనార్టీ సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రీడింగ్ రూమ్ ద్వారా విద్యార్థులకు ప్రశాంతమైన అధ్యయన వాతావరణం లభించనుందన్నారు. కమ్యూనిటీ హాల్ ద్వారా సామాజిక, ధార్మిక కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించుకునే అవకాశాలు పెరుగుతాయని, కాంపౌండ్ వాల్ నిర్మాణం ద్వారా దర్గా పరిధికి భద్రత మరింత బలోపేతం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.
గతంలో నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలన్న ప్రజల ఆకాంక్షను గుర్తించి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులకు ప్రాధాన్యం కల్పించామని, అభివృద్ధిలో మైనార్టీలకు సమాన న్యాయం అందించే దిశగా తమ ప్రయత్నం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు అవేజ్, అజ్మత్ అలి, తాహెర్, ఖాజా పాషా,సాదుల్లా , రాషెద్ ఖాన్, మోసిన్, ప్రవీణ్ కుమార్, ఫైసల్, రియాజ్, పులిజాల రవికిరణ్, స్థానిక ప్రజాప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డిజిటల్ పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం, విద్యార్థుల కోసం కొత్త డిజిటల్ పాఠాలు, -నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి

నిజాయతి, నాగర్‌కర్నూల్ :
పదవ తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలక ముఖ్యమైన దిశ అని భవిష్యత్ ఉన్నత చదువులకు, వృత్తి జీవితానికి ఇది పునాది వంటిది అని, విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకొని బలమైన పునాదులు వేసుకోవాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు.
నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సి ఎస్ ఆర్ ద్వారా ఢిల్లీకి చెందిన అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఐఐఎఫ్ఎస్ ఎల్ కంపెనీ ద్వారా క్యూ ఆర్ కోడ్ తో ప్రత్యేక స్టడీ మెటీరియల్ రూపొందించి అందిస్తున్నట్లు నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి తెలిపారు.
సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, మహబూబ్ నగర్ శాసనసభ్యులు యన్నం శ్రీనివాసరెడ్డి లతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లాలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు క్యూఆర్ కోడ్ స్టడీ మెటీరియల్ ను నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అందజేశారు.
ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ...... పదో తరగతి విద్యార్థులు సాంకేతికతను అందిపించుకొని, భావి భవిష్యత్తు ఉన్నత చదువులకు గట్టి పునాదులు వేసుకోవాలని ఆయన సూచించారు. డిజిటల్ తరగతుల ద్వారా పొందిన అవగాహనను మరింత బలోపేతం చేసేలా, పాఠ్యాంశాల్లోని కీలక భావనలను సులభంగా అర్థమయ్యేలా ఈ స్టడీ మెటీరియల్‌ను రూపొందిచామన్నారు. ఆంగ్లం, తెలుగు, మాధ్యమాల్లో మెటీరియల్ రూపొందించామన్నారు. ప్రస్తుతానికి ఈ స్టడీ మెటీరియల్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాకు రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు మాతృభాషలో సాంకేతిక పదాలను నేర్చుకోవడానికి బహుబాషా నిఘంటువును రూపొందించామని వెల్లడించారు. గణితం, భౌతిక,

పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పంపిణీ చేసినారు.



రసాయన శాస్త్రం, జీవశాస్త్రం సాంఘిక శాస్త్రాల్లోని సాంకేతిక పదాలను ఆంగ్లం, తెలుగు, హిందీ బాషల్లో రూపొందించామన్నారు. ఇది ప్రాథమిక పరిభాషపై ప్రావీణ్యం పొందడం, ప్రశ్నాపత్రాల్లో ఏకరూపతను పాటించడానికి, అనువాదంలో అస్పష్టతను నివారించడానికి దోహదపడుతుందని చెప్పారు. వివిధ భాషలను నేర్చుకోవాలనుకునే ఆసక్తి ఉన్న వారికి బహుభాషా నిఘంటువు ఉపయోగపడుతుందన్నారు. స్టడీ మెటీరియల్ రాష్ట్ర స్థాయి చరిత్రలో మరొక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఎంపీ నిధులన్నీ ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలకే ఖర్చు చేస్తున్న విషయాన్ని ఎంపీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో విద్యార్థులకు ఏ సమస్యలు లేకుండా అన్ని వసతులు కల్పించేలా విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రత్యేక విద్య అభివృద్ధికి అవసరమైతే దేశస్థాయి నుండి ప్రత్యేక నిధులు తీసుకువచ్చేలా కృషి చేస్తున్నట్లు ఎంపీ సందర్భంగా తెలిపారు. విద్యార్థుల విద్యాభిన్నతికేతన తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఎంపీ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అవసరాలను గుర్తించి అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు ఎంపీ సందర్భంగా తెలిపారు. ప్రత్యేకంగా మూత్రశాలలు, వంట గదులు, క్రీడా మైదానాలు ఇతర మౌలిక వసతుల నన్నిటిని సమకూర్చనున్నట్లు ఎంపీ తెలిపారు. ఎంపీ మల్లు రవి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతి విద్యార్థి పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపేలా ఈ డిజిటల్ పుస్తకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. దేశస్థాయి పోటీ పరీక్షల ప్రతిభలో నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులు రాణించాలని ఆయన ఆకాంక్షించారు
మహబూబ్నగర్ నియోజకవర్గంలో మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని వారు రూపొందించిన డిజిటల్ పుస్తకాన్ని నేడు ప్రింట్ చేసి నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ విద్యార్థులకు అందజేస్తున్నట్లు ఎంపీ సందర్భంగా తెలిపారు. ఈ %జూ=% కార్యక్రమాన్ని చేపట్టి విద్యారంగానికి తోడ్పడుతున్న %××ఖీజూ% సంస్థకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే, ఈ పుస్తకాలను అందుకున్న విద్యార్థులు చదువులో ప్రతిభను ప్రదర్శించి మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..... నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి ప్రత్యేక చొరవతో సిఎస్ఆర్ ద్వారా పదవ తరగతి విద్యార్థుల విద్య అభ్యున్నతికి అవసరమయ్యేలా డిజిటల్ స్టడీ మెటీరియల్ ప్రత్యేకంగా రూపొందించి అందించడం చాలా సంతోషించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవిని ప్రత్యేకంగా అభినందించారు.
నాగర్‌కర్నూల్ విద్యార్థుల ప్రతిభ రాష్ట్ర అభివృద్ధికి కీలకం అని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో మంచి రానున్న పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచాలని, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్యూఆర్ కోడ్ తో అందజేసిన పుస్తకాలను అందిపుచ్చుకొని మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టరి సందర్భంగా సూచించారు. పుస్తకాలను ఎలా వినియోగించుకోవాలో ఏ విధమైన పాఠ్యాంశాలను సలహాలు సూచనలను ఎలా నేర్చుకోవాలో అనే అంశంపై కలెక్టర్ విద్యార్థులకు సవివరంగా వివరించారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో రాణించేలా పదోతరగతి కీలక దశ అని పదో తరగతి అత్యుత్తమ స్థాయిలో రాణించేందుకు విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదువుపై ప్రత్యేక దృష్టి వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులతో సలహాలు సూచనలను అందుకుంటూ ప్రతి సబ్జెక్టులోనూ ప్రతిభ కనబరిచేలా విద్యార్థులు తమ సబ్జెక్టు అంశాల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సందర్భంగా సూచించారు.

నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థుల విద్యా అభ్యున్నతి లక్ష్యంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అదేవిధంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కృషితో సి ఎస్ ఆర్ ద్వారా విద్యార్థులకు విలువైన డిజిటల్ స్టడీ మెటీరియల్ను అందజేయడం జరుగుతుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానంలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.
రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల అభ్యున్నతికే అహర్నిశలు కృషి చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే సందర్భంగా గుర్తు చేశారు. క్యూఆర్ కోడ్ ద్వారా పాఠ్యాంశాలను విద్యార్థులు నివృత్తి చేసుకునేలా పుస్తకాలను రూపొందించిన మహబూబ్ నగర్ శాసనసభ్యులు యన్నం శ్రీనివాస్ రెడ్డిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ప్రతిరోజు డిజిటల్ పుస్తకాలను పూర్తిస్థాయిలో చదువుకొని రానున్న వార్షిక పరీక్షల్లో తమ సత్తా చాటాలని నాగర్ కర్నూల్ కు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు.

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..... పలువురు విద్యార్థులను వివిధ అంశాలపై ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, కష్టపడి పనిచేయాలని, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులకు అశేష అవకాశాలు ఉన్నాయి. క్రమశిక్షణ, పట్టుదల, మరియు సరైన దిశతో ముందుకు సాగితే 100% విజయం సాధించవచ్చన్నారు..
నాగర్ కర్నూల్ జిల్లా విద్యారంగం అభివృద్ధికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి నాగర్ కర్నూల్, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కృషి చేస్తున్నారని, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తారని, విద్యాభ్యాసంలో వెనుకబడిన విద్యార్థులకు సహాయం వారి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్స్ అందజేయడం, డిజిటల్ కంటెంట్ పుస్తకాలు అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎంపీ చేపట్టడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ప్రజా ప్రతినిధి విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థుల అవసరాలను తీర్చాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు మావిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి, కంపెనీ సీఎండీ జయశంకర్, నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, అదనపు కలెక్టర్ పి అమరేందర్,ఐఐఎఫ్ సి ఎల్ కంపెనీ ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

TGTEL/25/A3750 నిజమే నిజాయితీ
https://nijamenijayithi.com తెలుగు దిన పత్రిక
మంగళవారం, 25 నవంబర్ 2025

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**నిజాయితీ, వంగూరు :**
వంగూరు మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన వంగూరి బైండ్ల బాలయ్య ఇటీవల గుండెపోటుతో మరణించాడు ఆదివారం వంగూరు గ్రామ శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు అతి చిన్న వయస్సు లో కథలు , ఆటపాటలతో అందర్నీ ఉత్సాహపరిచే వ్యక్తి నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని ఆయన చేసిన సేవలు కొనియాడారు బాలయ్య మరణం తీరని లోటు అని అన్నారు కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు ఆర్థిక సహాయం అందించిన వారిలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థాన కమిటీ అధ్యక్షులు బండపల్లి శివకుమార్ ఉపాధ్యక్షులు శ్రీశైలం, వగ్గు నారాయణ ప్రధాన కార్యదర్శి బండపల్లి సైదులు సహాయ కార్యదర్శులు కోటయ్య మోహన్, కోశాధికారి అయినాల రమేష్ సాంస్కృతిక మరియు ప్రచార కార్యదర్శులు బండపల్లి రామస్వామి శివుడు ప్రవీణ్ గౌరవ అధ్యక్షులు బండపల్లి శివరాములు, పరమేష్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# గచ్చి బావి శివాలయానికి పూర్వ వైభవం



**నిజాయతీ, కల్వకుర్తి :**
కల్వకుర్తి సుభాష్‌నగర్ కాలనీలోని పాడుబడ్డ పురాతన గచ్చుబావి శివాలయానికి పూర్వ వైభవం తీసుకురావడానికి గత 15 రోజుల నుంచి శివాలయం మీద భక్తితో రోజు కల్వకుర్తి లోనీ యువత పెద్దలు అయ్యప్ప స్వాములు ఉద్యోగులు రోజు ఉదయం 6 కంటల నుంచి 8 గంటల వరకు గచ్చు బావి లోని వర్షపు బురద బావి చుట్టుపక్కల శుభ్రం చేస్తున్నారు. అందరికీ తెలిసిన విషయం నిన్న 10 గంటలకు రెండు క్రేన్‌ల సహాయం తో బావిలో చిక్కుకున్న బురద పూడిక పూర్తిగా తొలగించడానికి గచ్చు బావి పూర్వపు బావి లాగా చేయడానికి కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ లేబర్ సహాయంతో బావిలోని బురద పూడిక పూర్తిగా తీయడానికి ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం రెండు క్రేన్‌ల 10 గంటల పాటు ఏర్పాటు చేయించి వవాటి సహాయంతో బావిలో చిక్కుకున్న బురద పూడిక తీయించిన బృంగి ఆనంద్ కుమార్‌కు ప్రత్యేకంగా జాతీయ మాల మహానాడు నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు మరియు గచ్చుబావి కాలనీవాసి రావుల శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.


# జెపి నగర్ సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల జీవితాలతో చెలగాటం



జెపి నగర్ సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థి సంఘాలు (ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు) ముట్టడించడం జరిగింది

**నిజాయితీ, కల్వకుర్తి :**
ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని గోపాల్ అనే ఉపాధ్యాయుడు అడిగిన సమాధానానికి జవాబు చెప్పలేదని తన ఇష్టం సారంగా 100 నుంచి 150 గుంజీలు తీయమని చెప్పడం జరిగింది ఆ విద్యార్థి భయపడుతూ గుంజీలు తీసిన తర్వాత ఒక రెండు రోజులకు అబ్బాయి లేవనేని పరిస్థితిలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు, సమాచారం మేరకు విద్యార్థి చదువుతున్న పాఠశాలలకు విద్యార్థి సంఘాలు వెళ్లడం జరిగింది సమాచారం అడిగి తెలుసుకోగా గోపాల్ అనే ఉపాధ్యాయుడు సైన్స్ పాఠం చెబుతాడు, గోపాల్ అనే వ్యక్తి చదువు చెప్పడం కూడా చేతకాదు తన ఇష్టానుసారంగా క్లాసులకు వచ్చి వెళ్ళిపోతాడు విద్యార్థులను ఇలాగనే ఇబ్బంది పెడుతున్నారని గతంలో భగత్ అనే విద్యార్థి ఉపాధ్యాయులకు చెప్పడం జరిగింది మా ఒక్క అబ్బాయి చాలా వీక్ ఉంటాడు ఇలాంటి ఇబ్బంది పెట్టొద్దని చెప్పిన సరే అలాగనే మల్ల రిపీట్ చేయడం జరిగింది విద్యార్థి చాలా ఇబ్బంది పడుతూ ఇంటికి వెళ్లగా తల్లిదండ్రులతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు, ఈ సమాచారం మేరకు ప్రిన్సిపల్ ని అడిగి తెలుసుకోగా గతంలో కూడా గోపాల్ పరిస్థితి ఇదే విధంగా ఉన్నది చదువు చెప్పడం చేతగలగాని విద్యార్థులతో తురుసుగా ప్రవర్తిస్తూ తన ఇష్టానుసారంగా నడుచుకుంటున్నానని గతంలో రెండు మూడు సార్లు వార్నింగ్ కూడా ఇచ్చిన ఇలానే చేస్తుండు కాబట్టి ఈసారి తనని సస్పెండ్ చేస్తున్నామని వైస్ ప్రిన్సిపల్ చెప్పారు, ఇలాంటి ఘటనలు మళ్ళీ ఎప్పుడు జరగకుండా మేము ముందు జాగ్రత్త తీసుకుంటామని ఉపాధ్యాయులకు క్లాసెస్ తీసుకుంటామని ప్రిన్సిపల్ వాపోయారు, విద్యార్థి సంఘాలు ఇలాంటి ఘటనలు జరుగుతే ఊరుకుండే ప్రసక్తే లేదు అని తెలిసి చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పి డి ఎస్ యు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సంతోష్, లక్ష్మణ్, అరవింద్, పృద్వి, రామానుజన్, ప్రవీణ్ విద్యార్థి భరత్ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

# రైతాంగంలో ప్రభుత్వం విఫలం -నిరంజన్ రెడ్డి



**నిజాయితీ, వనపర్తి :**
రైతాంగం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై స్పందించకపోవడం సీఎం రేవంత్‌కు తగదన్నారు.

సర్కార్ రెండేళ్లలో హామీలు అమలు చేయకపోగా, 720 మంది రైతులు ఆత్మహత్యలు, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడ్డారని చెప్పారు.

కవిత ప్రభుత్వ వైఫల్యాలను దాచిపెట్టి తనపై దుర్భాషలు మాట్లాడడం సరికాదన్నారు. పెబ్బేరు సంత, ఫార్మ్‌హౌజ్ ఆరోపణలు అసత్యమని ఖండించారు.

వనపర్తిలో 69 మినీ లిఫ్టులు, 19 చెక్‌డ్యామ్‌లు కేసీఆర్ ఆశయంతోనే సాధ్యమైందన్నారు. కవిత విలాస ఫార్మ్‌హౌజ్‌లపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# టీఎన్జీవో ప్రాథమిక సభ్యత్వం నమోదు ప్రారంభం



అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు సభ్యత్వ నమోదు చేసుకోవాలి... టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్

**నిజాయతీ, నాగర్‌కర్నూల్ :**
నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని నీటిపారుదల శాఖలో టీఎన్జీవో ప్రాథమిక సభ్యత్వ నమోదు 2025-26 కార్యక్రమం ప్రారంభించినట్లు జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్,జిల్లా కార్యదర్శి షర్ఫుద్దీన్ లు తెలిపారు. నాగర్ కర్నూల్ యూనిట్ ప్రెసిడెంట్ నజీర్ ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖలోని చీఫ్ ఇంజనీర్ ఇరిగేషన్ కార్యాలయం మరియు ఇరిగేషన్ సర్కిల్ రెండవ నెంబర్ కార్యాలయంలో ఉద్యోగులతో తెలంగాణ నాన్ గెజిటెడ్ సభ్యత్వ నమోదును సోమవారం నాడు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న అన్ని శాఖల నాన్ గెజిటెడ్ ఉద్యోగులు 2025 -26 సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరు తీసుకోవాలని తద్వారా ఉద్యోగ సంరక్షణకుఉపయోగపడుతుందని భావాండ్ల వెంకటేష్ అన్నారు.నాగర్ కర్నూలు యూనిట్ సెక్రటరీ సురేష్ కుమార్, జిల్లా కోశాధికారి యాదగిరి, జిల్లా జాయింట్ సెక్రెటరీ చెన్న కేశవులు, బిజినపల్లి అధ్యక్షుడు కళ్యాణ్ కృష్ణారావు,ఇరిగేషన్ శాఖ సిబ్బంది,టిఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

# తీగలపల్లి భూ నిర్వాసితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్.




**నిజాయితీ, నాగర్‌కర్నూల్ :**
కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కలెక్టర్కు మెమోరండం అందజేత. పాలమూరు రంగారెడ్డి ప్రజల పథకం ఎంతో భాగంగా తీగలపల్లి రిజర్వాయర్లో భూములు కోల్పోయిన కోడేరు మండల పరిధిలోని రైతులకు రక్షణ పరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తీగలపల్లి గ్రామ భూ నిర్వాసితుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.
ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల వద్ద భూమి లాక్కుని తీగలపల్లి శివారు లోని ఎదుల రిజర్వాయర్నిర్మించి పది సంవత్సరాలు దాటిపోయిన నేటికి రైతులకు నష్ట పరిహారం ఇవ్వలేదని విమర్శించారు.
ముంపు రైతులందరూ సన్నా చిన్నకారు రైతులే కావడం వల్ల ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి తక్షణమే బాధిత రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నందిపేట భాస్కర్, కోడేరు మండల నాయకుడు రేనయ్య, బాధిత రైతులు బాలమ్మ, రాములు,శేషయ్య, రాజు, బాలయ్య, పబ్బతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక పాలన కోసమే ప్రజావాణి



**నిజాయితీ, నాగర్‌కర్నూల్ :**
సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్, అమరేందర్, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, 31, అర్జీలు స్వీకరించారు.
జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను పరిష్కరించడంలో ఏ శాఖా నిర్లక్ష్యం చూపకూడదని, ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదించాలని అధికారులును ఆదేశించారు. నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలతో నేరుగా మమేకమయ్యే అవకాశం లభిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెంట్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

